
ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
7
కృష్ణా జిల్లా వార్తలు
గురువారం 15 ఆగస్టు 2024



అగ్రిగోల్డ్ భూముల అక్రమ రిజిస్ట్రేషన్ కేసు కొత్త మలుపు తిరుగుతోంది. సీఐడీ అటాచ్‌మెంట్‌లో ఉన్న భూములను రిజిస్ట్రేషన్ చేయించుకోవడం కోసం మాజీ మంత్రి జోగి రమేశ్ అధికారులను మభ్యపెట్టి తనవైపు తిప్పుకున్నట్టు స్పష్టమవుతోంది. ఆ అధికారుల్లో ఒకరు సబ్‌రిజిస్ట్రార్, మరొకరు సర్వేయర్, ఇంకొకరు వీఆర్‌వో. ఈ ముగ్గురిలో మూల సూత్రధారి వీఆర్‌వో అని తెలుస్తోంది. ఈ భూములపై సర్వేశాఖకు సానుకూలంగా ఎండార్స్‌మెంట్ ఇచ్చిందీ ఆయనే అనీ, ఆ తరువాత కొంతకాలానికి వీటిపై కేసు పెట్టాలని తహసీల్దార్‌కు లేఖ రాసిందీ ఆయనే అనీ స్పష్టమవుతోంది. ఇలా ద్విపాత్రాభినయం చేసిన అధికారే అక్రమాల్లో కీలకం. అయితే తన పాత్ర ఏమీ లేనట్టు ఆయన దర్జాగా తిరుగుతున్నారు. - (ఆంధ్రజ్యోతి, విజయవాడ)

నేడు గుడివాడకు సీఎం



● అన్న క్యాంటీన్ ప్రారంభించనున్న చంద్రబాబు

మచిలీపట్నం : అన్నార్తులకు ఆసరాగా ఉండే అన్న క్యాంటీన్‌ను ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం గుడివాడకు రానున్నారు. ఉదయం 12.10 గంటలకు ఉండవల్లిలోని ఆయన నివాసం నుంచి హెలీకాప్టర్‌లో గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్దకు 12.25 గంటలకు చేరుకుంటారు. 12.35కు స్థానిక తుమ్మలరామబ్రహ్మం పార్కులో అన్న క్యాంటీన్‌ను ప్రారంభిస్తారు. అక్కడి లబ్ధిదారులతో మాట్లాడి వారితో కలిసి భోజనం చేస్తారు. అనంతరం సీఎం ప్రసంగం ఉంటుంది. మధ్యాహ్నం 1.40 గంటలకు హెలీకాప్టర్‌లో బయలుదేరి 1.55కు ఉండవల్లిలోని తన నివాసానికి చేరుకుంటారు.

● అన్న క్యాంటీన్ నిర్వహణ ఇలా..

ఉదయం 7.30 గంటల నుంచి 10 గంటల వరకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం 12 గంటల నుంచి 3 గంటల వరకు, రాత్రి భోజనం 7.30 గంటల నుంచి 9 గంటల వరకు అందుబాటులో ఉంటుంది. ఆదివారం సెలవుగా ప్రకటించారు.

365 అడుగుల తిరంగాతో..

ర్యాలీ ప్రారంభించిన కలెక్టర్ బాలాజీ



మచిలీపట్నం నగర వీధుల్లో 365 అడుగుల తిరంగా జెండాతో జరిగిన ర్యాలీ

మచిలీపట్నం చాంబర్ ఆఫ్ కాంబర్స్, పర్యాటక శాఖ, విద్యాశాఖ, యువజన సంక్షేమ శాఖలు సంయుక్తంగా బుధవారం ఉదయం కోనేరు సెంటర్ నుంచి నిర్వహించిన హర్ ఘర్ తిరంగా ర్యాలీని కలెక్టర్ బాలాజీ జెండా ఊపి ప్రారంభించారు. 365 అడుగుల జాతీయ జెండాతో సాగిన ఈ ప్రదర్శనలో నగరానికి చెందిన వివిధ విద్యాసంస్థల విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

- మచిలీపట్నం టౌన్

సూత్రధారి దర్జాగా..

అగ్రిగోల్డ్ భూముల కేసులో ముగ్గురు అధికారుల పాత్రే కీలకం

జోగి రమేశ్ భూ అక్రమాల కేసులో మరో మలుపు

- వీఆర్‌వో పడమట శ్రీనివాసరావు పాత్ర కీలకం
- తొలుత భూములపై సానుకూల ఎండార్స్‌మెంట్
- దాని ఆధారంగానే రిజిస్ట్రేషన్
- కొంతకాలానికి అవే భూములపై కేసు పెట్టాలని తహసీల్దార్‌కు వీఆర్‌వో లేఖ
- ముందుగా కేసు పెట్టిందీ రెవెన్యూ అధికారులే
- వైసీపీ హయాంలో నీరుగారిన కేసు
- ఎండార్స్‌మెంట్‌ను మాయం చేసిన వీఆర్‌వో

● కేసు పెట్టాలని తహసీల్దార్‌కు లేఖ

అగ్రిగోల్డ్ భూములపై చర్చ నడుస్తున్న తరుణంలో ఇది తన మెడకు చుట్టుకుంటుందేమోనని వీఆర్‌వో శ్రీనివాసరావు మరో దారి ఎతికారు. నిజాయితీపరుడిగా నటించారు. ఈ భూములపై ఆయన తహసీల్దార్ జాహ్నవికి ఒక లేఖ రాశారు. రిజిస్ట్రేషన్ జరిగిన భూములు వివాదంలో ఉన్నాయని, తక్షణం పోలీసు కేసు పెట్టాలని ఆ లేఖలో పేర్కొన్నారు. దీంతో తహసీల్దార్ జాహ్నవి ఆదేశాల మేరకు కేసు నమోదైంది. వైసీపీ అధికారంలో ఉండటం, మాజీ మంత్రి జోగి రమేశ్‌కు చెందిన వ్యవహారం కావడంతో కేసుపై ఎవరూ శ్రద్ధ పెట్టలేదు. కొంతకాలానికి బాధితులు కేసు పెట్టారు. అయినా ఎవరూ పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేసు పురోగతి అందికుంది. స్థానిక పోలీసుల విచారణతో పాటు, ఏసీబీ, సీఐడీల విచారణ కూడా మొదలైంది.

● సానుకూల ఎండార్స్‌మెంట్ ఇచ్చి..



అగ్రిగోల్డ్ భూముల అక్రమ రిజిస్ట్రేషన్‌లో వీఆర్‌వో పాత్ర ప్రధానమని తెలుస్తోంది. ఈ భూములపై తొలుత సర్వేశాఖకు వీఆర్‌వో సానుకూలంగా ఎండార్స్‌మెంట్ ఇచ్చారు. ఆ లేఖ సర్వే శాఖకు చేరింది. ఆ ఎండార్స్‌మెంట్ ఆధారంగా అగ్రిగోల్డ్ భూముల రిజిస్ట్రేషన్‌కు తొలిమెట్టు పడింది. ఈ ఎండార్స్‌మెంట్‌ను పరిగణనలోకి తీసుకుని డిప్యూటీ తహసీల్దార్ సంతకం చేశారు. వాస్తవంగా అంతర్గతంగా జరిగిన అక్రమ వ్యవహారం డిప్యూటీ తహసీల్దార్‌కు కూడా తెలియదని సమాచారం. కొంతకాలానికి అగ్రిగోల్డ్ భూముల సమస్య ముందుకు రావడం, అది సంచలనం కావడం లాంటి పరిణామాలతో వీఆర్‌వో ఇచ్చిన ఎండార్స్‌మెంట్ కాపీ విజయవాడ రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో కనిపించకుండా చేసినట్టు తెలిసింది. ఈ ఎండార్స్‌మెంట్ కాపీ ఏసీబీ అధికారుల దగ్గర ఉన్నట్టు తాజాగా చర్చ నడుస్తోంది.

వీఆర్‌వో, సర్వేయర్, సబ్ రిజిస్ట్రార్‌లే ప్రధాన పాత్రధారులు

ఈ అక్రమ రిజిస్ట్రేషన్ల వ్యవహారంలో మండల సర్వేయర్ రమేష్, వీఆర్‌వో పడమట శ్రీనివాసరావు, సబ్‌రిజిస్ట్రార్ నాగేశ్వరరావులను జోగి రమేశ్ తనకు అనుకూలంగా మార్చుకున్నట్టు తెలుస్తోంది. ఈ కేసులో జోగి రమేశ్ కుమారుడిని అరెస్టు చేశాక కూడా వీఆర్‌వో పడమట శ్రీనివాసరావు మాత్రం దర్జాగా తిరుగుతున్నారు. ఏమీ సంబంధంలేని రెవెన్యూ తహసీల్దార్ జాహ్నవిని ఈ కేసులో అన్యాయంగా ఇరికించేశారు. ఏసీబీ వాళ్లకు వీఆర్‌వో పడమట శ్రీనివాసరావుపై ఎప్పుడో అనుమానం కలిగింది. సర్వేశాఖకు ఆయన ఇచ్చిన ఎండార్స్‌మెంట్ కాపీని కూడా ఏసీబీ వాళ్లు స్వాధీనం చేసుకున్నట్టు తెలుస్తోంది. దీనిపై పలుమార్లు ఏసీబీ అధికారులు వీఆర్‌వోను ప్రశ్నిస్తే తనకేమీ తెలియదని, తానే కేసు పెట్టమని లేఖ ఇచ్చానని వాదించటంతో ఏసీబీ అధికారులు అవాక్కయ్యారు. వీఆర్‌వో తరువాత రిజిస్ట్రేషన్ వ్యవహారంలో సర్వేశాఖ కీలకపాత్ర పోషించింది. మండల సర్వేయర్ రమేష్ రెవెన్యూ కీని ఉపయోగించినట్టుగా తెలుస్తోంది. ఎఫ్‌లైన్ పిటిషన్ ఆధారంగా రిజిస్ట్రేషన్ చేయించినట్టు సమాచారం. ఈ వ్యవహారంలో సర్వేయర్‌ను అరెస్టు చేశారు. ఎఫ్‌లైన్ పిటిషన్ ద్వారా సబ్ రిజిస్ట్రార్ నాగేశ్వరరావు అక్రమ రిజిస్ట్రేషన్ చేశారన్నది అర్థమైంది. దీంతో ఆయన పరారీలో ఉన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో జోగి రమేశ్‌కు అనుకూలంగా వ్యవహరించిన కీలక సూత్రధారి వీఆర్‌వో శ్రీనివాసరావు మాత్రం దర్జాగా తిరుగుతున్నారు.

షిఫ్ట్ ఆపరేటర్ ఉద్యోగాలకూ వసూళ్లే!

సొంత సామాజికవర్గాన్నీ వదలని జోగి

- ఒక్కొక్కరి నుంచి రూ.7 లక్షలు చొప్పున వసూళ్లు
- ఎన్టీఆర్, కృష్ణాలో 50 పైచిలుకు పోస్టులకు బేరం
- రూ.3.50 కోట్లు వసూలు.. వెలుగులోకి జోగి లీలలు

అగ్రిగోల్డ్ భూముల కబ్జా వ్యవహారంలో పీకల్లోతు కూరుకుపోయిన మాజీ మంత్రి, వైసీపీ నాయకుడు జోగి రమేశ్ అవినీతి బాగోతాలు ఒక్కొక్కటి వెలుగుచూస్తున్నాయి. విద్యుత్తు సబ్ స్టేషన్లలో షిఫ్ట్ ఆపరేటర్ పోస్టులనూ వదలకుండా జోగి రమేశ్ ఆయన అనుచరులు వసూళ్ల దందా నడిపించిన ఉదంతం తాజాగా వెలుగులోకి వచ్చింది. జోగి రమేశ్ ప్రాతినిథ్యం వహించిన పెడన నియోజకవర్గంతోపాటు మైలవరం నియోజకవర్గంలోనూ ఈ వసూళ్ల దందా నడిచింది. దీంతోపాటు మంత్రి అయిన తర్వాత ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లోని పలు సబ్ స్టేషన్లలోని పోస్టులనూ జోగి అనుచరులు అమ్మేసుకుని సొమ్ము చేసుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

(విజయవాడ - ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి కృష్ణాజిల్లా వ్యాప్తంగా 33 కేవీ సబ్ స్టేషన్లు 1500 ఉన్నాయి. వీటిలో గత ఐదేళ్లలో నిర్మించిన సబ్‌స్టేషన్లు 50 పైచిలుకు ఉన్నాయి. ఒక్కో సబ్‌స్టేషన్‌లో నాలుగు షిఫ్ట్ ఆపరేటర్ పోస్టులను భర్తీ చేయాల్సి ఉంటుంది. 50 సబ్ స్టేషన్లలో 200 షిఫ్ట్ ఆపరేటర్ పోస్టులను భర్తీ చేశారు. పోస్టుకు ఐటీఐ (ఎలక్ట్రికల్) చదివి, సబ్‌స్టేషన్ పరిధిలో స్థానికంగా నివాసం ఉండేవారికే అవకాశం కల్పించాలి. కానీ గత ఐదేళ్లలో ఈ నిబంధన ఎక్కడా పాటించలేదు. ప్రకాశం, గుంటూరు జిల్లాల్లోని వారికీ ఇక్కడ షిఫ్ట్ ఆపరేటర్ పోస్టులు కట్టబెట్టేశారు. ఒక్కో పోస్టును రూ.7 లక్షలకు అమ్ముకున్నారు. జోగి రమేశ్ పెడన నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిథ్యం వహిస్తున్న సమయంలో అక్కడ 15 షిఫ్ట్ ఆపరేటర్ పోస్టులు అందుబాటులోకి రాగా వాటన్నింటినీ ఆయన అనుచరగణం అమ్మకానికి పెట్టి సొమ్ము చేసుకుంది. ఆ తర్వాత మైలవరం నియోజకవర్గంపై దృష్టి సారించి అక్కడ కూడా 5 పోస్టుల వరకు ఆయన అనుచరులు అమ్మేసుకున్నారు. సొంత సామాజికవర్గానికి చెందిన ఓ యువకుడి నుంచి రూ.7 లక్షలు వసూలు చేసి షిఫ్ట్ ఆపరేటర్ పోస్టు కట్టబెట్టారు. ఇతనికి అవకాశం కల్పించేందుకుగాను అప్పటికే అక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్సీ యువకుడిని తొలగించారు. ఈ రెండు నియోజకవర్గాలతోపాటు ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో 30 పైచిలుకు పోస్టులను అమ్ముకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

అల్లరి కాకుండా సర్దుబాటు

రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి రాగానే మైలవరం నియోజకవర్గం జి.కొండూరు మండలం కౌలూరు సబ్‌స్టేషన్‌లో జోగి రమేశ్ తొలగించిన ఎస్సీ ఆపరేటర్‌ను స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తిరిగి నియమించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు ఆగమేఘాలపై స్పందించి గతంలో విధులు నిర్వహించిన ఎస్సీ ఆపరేటర్‌కు తిరిగి ఉద్యోగం ఇచ్చారు. జోగి రమేశ్ డబ్బులు తీసుకుని నియమించిన ఆపరేటర్ ఉద్యోగం ఊడింది. దీంతో లబోదిబోమన్న సదరు ఆపరేటర్ జోగిని నిలదీయగా ఆ యువకుడు ఇచ్చిన రూ.7 లక్షలను వెనక్కి ఇచ్చేశారు.

నత్తనడకన ఈ-క్రాప్ నమోదు

సెప్టెంబరు 15 నాటికి తుది గడువు

జిల్లాలో ఈ-క్రాప్ నమోదు నత్తనడకన సాగుతోంది. ఇప్పటివరకు 10 శాతం మాత్రమే పూర్తయింది. ఈనెల 9వ తేదీ నుంచి ప్రారంభించి సెప్టెంబరు 15వ తేదీలోగా పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. గడువులోగా ఎంతమేర పూర్తిచేస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది. దీనితోపాటు లంకభూములు, అసైన్డ్ భూముల్లో సాగు అయిన పంటలను ఏ ప్రాతిపదికన నమోదు చేస్తారు? అసలు నమోదు చేస్తారా? లేదా? అనే సందిగ్ధత కొసాగుతోంది. దీనిపై అధికారులకు కూడా స్పష్టత లేకపోవడం గమనార్హం.



ఈ-క్రాప్‌లో పంటవివరాలు నమోదుచేస్తున్న వ్యవసాయ,రెవెన్యూ శాఖల సిబ్బంది

- సెప్టెంబర్ 19 నుంచి 24 వరకు అభ్యంతరాల స్వీకరణ
- అదే నెల 30న తుది జాబితా
- ఇప్పటివరకు నమోదు చేసింది 26వేల ఎకరాల్లోనే
- జిల్లాలో వరి, ఇతర పంటల సాగు అంచనా 4.31 లక్షల ఎకరాల్లో..

ఉద్యాన పంటలసాగు 80వేల ఎకరాల్లో..

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : ఈసారి ఈ-క్రాప్ నమోదులో నూతన విధానాన్ని అమలు చేస్తున్నారు. జియో రీఫెన్సింగ్ విధానంలో రైతు సేవాకేంద్రాల్లో పనిచేసే వ్యవసాయశాఖ అసిస్టెంట్లు, వీఆర్వోలు పొలం వద్దకు వెళ్లి సంబంధిత భూమి సర్వే నెంబర్ల ఆధారంగా పంట వివరాలు నమోదు చేయాలి. రైతులు అందుబాటులో లేకున్నా పొలంలో వాస్తవంగా ఏ వంగడాలు సాగు చేశారో నమోదు చేయాలి. భూ యజమాని తన పొలాన్ని కౌలుకు ఇస్తే సాగుచేసే కౌలురైతుల పేరునే ఈ-క్రాప్‌లో వివరాలు నమోదు చేయాలి. జిల్లాలో కౌలు రైతు గుర్తింపుకార్డులను 50 వేల మందికి మాత్రమే ఇచ్చారు. వారి పేరున ఈక్రాప్‌లో పంటవివరాలు ఎంతమేరకు నమోదుచేస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది.

అధికారులు కచ్చితంగా పొలం వద్దకెళ్లాలి

గతంలో పొలం వద్దకు వెళ్లకుండానే ఈ-క్రాప్ వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసేవారు. దీంతో రైతులు పంటను విక్రయించే సమయంలో, పంట నష్టపరిహారం, పంటబీమా పొందేందుకు దరఖాస్తు చేసేటపుడు పలు ఇబ్బందుల పాలయ్యారు. దీంతో ఈ ఏడాది ఈ-క్రాప్‌లో పంట వివరాలు నమోదు చేయాలంటే వ్యవసాయశాఖ అసిస్టెంట్లు, వీఆర్వోలు కచ్చితంగా పొలం వద్దకు వెళ్లాలనే నిబంధన విధించారు.

అసైన్డ్, లంకభూముల్లో పంటల సంగతేంటి?

జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటి వరకు 2,36,863 ఎకరాల్లో వరి, మినుము, చెరకు తదితర పంటలను సాగుచేశారు. వరి, ఇతర పంటలు 4.31 లక్షల ఎకరాల్లో, 80 వేల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగు జరగాల్సి ఉంది. ఉద్యాన పంటలు 28,580 ఎకరాల్లో సాగు జరిగింది. బందరు, పెడన, కృత్తివెన్ను, కోడూరు, నాగాయలంక తదితర మండలాల్లో అసైన్డ్ భూముల్లోనూ రైతులు వరిసాగు చేస్తున్నారు. అసైన్డ్ భూముల్లో సాగుచేసిన పంట వివరాలను ఈ-క్రాప్‌లో నమోదుచేస్తారా? లేదా? అనే అంశంపై ఇంకా స్పష్టతలేదు. చల్లపల్లి, తోట్లవల్లూరు, ఘంటసాల, అవనిగడ్డ, మోపిదేవి మండలాల్లో లంకభూముల్లో చెరకు, కంద, పసుపు, పూలతోటలు, కూరగాయల తోటలు రైతులు సాగు చేస్తారు. లంకభూముల్లో సాగుచేసిన పంట వివరాలను ఏ ప్రాతిపదికన ఈ-క్రాప్‌లో నమోదు చేస్తారనే అంశంపై సందిగ్ధత నెలకొంది. గతంలో జరిగిన జిల్లా వ్యవసాయ సలహామండలి సమావేశాల్లో లంకభూముల్లో సాగుచేసిన వాణిజ్యపంటలను ఈ-క్రాప్‌లో నమోదు చేయాలని ప్రభుత్వానికి లేఖ రాశామని, అక్కడి నుంచి అనుమతులు రావాల్సి ఉందని అధికారులు చెప్పడమే తప్ప అనుమతులు ఇచ్చిన దాఖలాలు లేనేలేవు. లంకభూముల్లో సాగుచేసిన పంటలను ఈ-క్రాప్‌లో నమోదుచేసే అంశంపై కూటమి ప్రభుత్వం సముచిత నిర్ణయం తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో ఏయే గ్రామాల్లో ఏ రకం వరి వంగడాలను సాగుచేయాలో వ్యవసాయశాఖ అధికారులు సిఫార్సు చేశారు. వీటిలో 155 రోజులకు కోతకు వచ్చే ముతక రకాల వరి వంగడాలు అధికంగా ఉన్నాయి. జిల్లా వ్యవసాయశాఖ అధికారులు సూచించిన వరి వంగడాలను మాత్రమే ఈ-క్రాప్‌లో నమోదు చేయాల్సి ఉంది. క్షేత్రస్థాయిలోకి వెళ్లి రైతులు సాగుచేసిన పంట వివరాలు సక్రమంగా ఈ-క్రాప్‌లో నమోదు చేయాలని కలెక్టర్ వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించారు.

ఈ-కాప్ర్ నమోదు షెడ్యూలు ఇలా

సెప్టెంబరు 15వ తేదీ నాటికి ఈ-క్రాప్ నమోదు ప్రక్రియను పూర్తిచేయాలి. సెప్టెంబర్ 19వ తేదీ నుంచి 24వ తేదీ వరకు ఈ-క్రాప్ నమోదుకు సంబంధించిన జాబితాలను రైతుసేవా కేంద్రాలు, సచివాలయాల వద్ద నోటీస్ బోర్డుల్లో ఉంచాలి. గ్రామసభలు నిర్వహించి సామాజిక తనిఖీని పూర్తిచేయాలి. సెప్టెంబర్ 25వ తేదీ నుంచి 28వ తేదీ వరకు రైతుల నుంచి అభ్యంతరాలు ఉంటే వాటిని స్వీకరించాలి. అభ్యంతరాలను పరిశీలించి, పరిష్కరించిన తరువాత సెప్టెబర్ 30వ తేదీన తుది జాబితాలను ప్రకటించాలి. ఈ-క్రాప్ పూర్తయిన ప్రాంతాల్లో సెప్టెంబర్ 1వ తేదీ నుంచి రైతులతో ఈకేవైసీ చేయించేపనిని కూడా చేయాలి. ఉద్యాన పంటలకు కూడా ఈ-క్రాప్ నమోదు ఈసారి వ్యవసాయ, రెవెన్యూ సిబ్బందితోనే చేయించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

సహకార రంగంతోనే రైతుల ఆర్థికాభివృద్ధి

● ఆర్బీఐ డైరెక్టర్ సతీష్‌మరాఠే

8లో..



సారా కాస్తే కరెంటు కట్!

- గ్రామ పెద్దల వినూత్న తీర్పు
- పోలాటితిప్పను సారా రహిత గ్రామంగా తీర్చిదిద్దండి : డీఎస్పీ

8లో..

మచిలీపట్నం-రేపల్లె రైల్వేలైన్ పూర్తి చేయండి

- కేంద్ర మంత్రికి కొల్లు రవీంద్ర వినతి

8లో..

సొంత కులస్తులనే దోచేశాడు!

- గుణం లేని వాడే కులం గురించి మాట్లాడతాడు
- ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల వద్ద అక్రమ వసూళ్లు
- నియోజకవర్గం మొత్తానికి ఆయన బాగోతం తెలుసు
- జోగి రమేష్‌పై మైలవరం ఎమ్మెల్యే వసంత ఫైర్



మైలవరం, ఆగస్టు 14 : ఉద్యోగం ఇప్పిస్తామని సాటి గౌడ కులస్తుడి వద్దే డబ్బు కొట్టేసిన నీచ చరిత్ర వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్‌ది అని, అందుకు మైలవరం ఏసీఎం మాజీ చైర్మన్ టీడీపీ సీనియర్ నేత ఉయ్యూరు వెంకట నరసింహారావు సాక్ష్యమని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మైలవరంలో ఆయన బుధవారం విలేకర్లతో మాట్లాడుతూ, నియోజకవర్గంలో విద్యుత్ సబ్‌స్టేషన్లలో షిఫ్ట్ ఆపరేటర్ ఉద్యోగాలు ఇప్పిస్తానని ఐదుగురి నుంచి రూ.7 లక్షల చొప్పున వసూలు చేశాడని, నిల దీసిన ఒకరికి మాత్రం డబ్బు తిరిగి ఇచ్చాడని, మిగిలినవి కూడా ఇచ్చేందుకు జోగి సిద్ధంగా ఉండాలన్నారు. బీసీ కార్డు వాడుకొని బీసీలనే దోచుకున్న జోగి నైజం నియోజ కవర్గంలో ప్రతి గౌడ సోదరుడికి తెలుసన్నారు. జోగి, ఆయన కుమారుడు చేసిన అక్ర మాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయన్నారు. కొడుకు అరెస్టును కూడా కుల రాజ కీయానికి వాడుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. సీఐడీ అటాచ్‌మెంట్‌లో ఉన్న అగ్రి గోల్డ్ భూములను సర్వే నంబరు మార్చి కొట్టేసి వేరే వారికి విక్రయించి సొమ్ము చేసు కున్న జోగి పాపం పండిందన్నారు. చట్టం తనపని తాను చేసుకుంటూ పోతుందన్నారు.

రొయ్యూరులోనూ జోగి ఇసుక దందా!



తోట్లవల్లూరు : మాజీమంత్రి జోగి రమేష్ అవినీతి లీలల్లో ఇసుక అక్రమ దందా ఒకటి.. ఎన్నికలకు ముందు పెనమలూరు నియోజకవర్గా నికి ఇన్‌చార్జిగా వచ్చిన కొద్ది రోజుల్లోనే జోగి అను చరులు ఇసుక క్వారీల వద్ద హల్‌చల్ చేశారు. తోట్లవల్లూరు మండలం రొయ్యూరులో ఇసుక తవ్వకాల్లో మంత్రిగా ఉన్న జోగి రమేష్ అండతో అతడి అనుచరులు వాటాలు దండుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. రొయ్యూరులో రైతులకు చెందిన పట్టా భూముల్లో గ్రావెల్‌తో రహదారి నిర్మించి మరీ ఇసుక దోపిడీ చేశారని రైతులు ఆరోపిస్తున్నారు.



ఎలక్ట్రికల్ కనెక్షన్‌ను తొలగిస్తున్న సిబ్బంది.. సారా కాసిన వ్యక్తితో చర్చిస్తున్న సర్పంచ్, ఎస్ఈబీ అధికారి

సారా కాస్తే కరెంటు కట్!

- గ్రామ పెద్దల వినూత్న తీర్పు
- పోలాటితిప్పను సారా రహిత గ్రామంగా తీర్చిదిద్దండి : డీఎస్పీ

మచిలీపట్నం టౌన్, ఆగస్టు 14 : బందరు మండలం పోలాటితిప్ప గ్రామం ఒక ప్పుడు నాటుసారా కేంద్రానికి నిలయం. ఎక్సైజ్ అధికారులు ఇక్కడ తరచుగా దాడులు జరపటం పరిపాటి. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఎక్సైజ్ మంత్రికొల్లు రవీంద్ర సూచనల మేరకు గ్రామ సర్పంచ్ మోకా రాజు, గ్రామ పెద్దలు వినూత్న నిర్ణయం తీసు కున్నారు. గ్రామంలో ఎవరైనా సారా కాస్తే ఇంటి కరెంటు కట్ చేసేలా ఏకగ్రీవంగా



సదస్సులో మాట్లాడుతున్న డీఎస్పీ అబ్దుల్ సుబాన్, ఎస్ఈబీ పోలీసులు

నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు చర్యలు చేపట్టేందుకు ఎక్సైజ్‌శాఖ ఎస్ఈబీ ఇనస్పె క్టర్ జి.సత్యనారాయణ గ్రామస్తులతో గ్రామసభ నిర్వహించారు. సభలో బందరు టౌన్ డీఎస్పీ అబ్దుల్ సుబాన్ మాట్లాడుతూ, గ్రామాన్ని నాటుసారా రహితంగా తీర్చిదిద్దాలని కోరారు. ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ జి.సత్యనారాయణ మాట్లాడుతూ, సారా కాయడం మానేస్తే ప్రభుత్వం గ్రామానికి మరిన్ని ప్రోత్సాహకాలు కల్పిస్తుందన్నారు. విద్యావంతు లకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుందన్నారు.

బసవయ్య ఇంటి కరెంటు కట్

దొంగతనంగా నాటు సారా కాచిన కొక్కిలిగడ్డ బసవయ్య ఇంటికి గ్రామ సర్పంచ్ మోకారాజు, పోలీసు అధికారులు, గ్రామపెద్దలు వెళ్లి ఇంటి విద్యుత్ సరఫరాను నిలిపి వేశారు. గ్రామంలో ఎవరూ నాటు సారా కాయ వద్దని చెప్పారు.



ఢిల్లీపబ్లిక్ స్కూల్లో అకడమిక్ ఎక్స్‌పో తిలకిస్తున్న లఖింశెట్టి రాజేంద్రకుమార్

ప్రతిభకు గుర్తింపు వైజ్ఞానిక ప్రదర్శనలు

- రాజేంద్ర కుమార్

గుణదల, ఆగస్టు 14 : ప్రతిభకు గుర్తింపు దక్కాలంటే బాలబాలికలు వైజ్ఞానిక ప్రదర్శనలను వేదికగా చేసుకుంటే మరింత ఉన్నత స్థాయికి ఎదుగుతారని ఏపీ ఆరోగ్య, వైద్య ఆయుష్ కమిషనర్ డాక్టర్ లఖింశెట్టి ఎస్.ఆర్.రాజేంద్రకుమార్ అన్నారు. నిడ మానూరులోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో అకడమిక్ ఎక్స్‌పో కార్యక్రమం బుధవరం నిర్వహిం చారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన ముందుగా బాలబాలికలు ఎక్స్ పోలో ప్రదర్శించిన రోబో కార్, డ్రోన్, స్మార్ట్ బుక్ ట్రాకర్ డివైస్ వంటి పరిశోధనాత్మక అంశాలను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నారులు పుస్తక పఠనంతోపాటు పరిశోధనాత్మక అంశాలపై దృష్టిపెడితే మంచి ఆలోచనలు రావడంతో పాటు సమాజ అవసరాలకు తగ్గట్టుగా నమూనాలు తయారు చేసే స్థాయికి ఎదుగు తారని అన్నారు. ఆటపాటలతో కూడిన విద్యాబోధనతో మంచి ఫలితాలు వస్తాయ న్నారు. కార్యక్రమంలో పాఠశాల అకడమిక్ డైరెక్టర్ డేవిడ్ రాజు, డైరెక్టర్లు కె.ప్రవీణ్ కుమార్, పి.పవన్ చంద్ ప్రిన్సిపల్ ఎం.ఎస్.భువనేశ్వరన్, తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నం-రేపల్లె రైల్వేలైన్ పూర్తి చేయండి

- కేంద్ర మంత్రికి కొల్లు రవీంద్ర వినతి



మచిలీపట్నం టౌన్, ఆగస్టు 14 : బందరు ప్రజల దశాబ్దాల కల 'మచిలీపట్నం - రేపల్లె' మధ్య 40 కి.మీ రైల్వేలైన్‌ను పూర్తి చేయా లని కేంద్ర మంత్రి అశ్వని వైష్ణవ్‌ను బుధవారం న్యూ ఢిల్లీలో మంత్రి కొల్లు రవీంద్ర కోరారు. కేంద్ర మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పిం చారు. గత ప్రభుత్వం రైల్వేలైన్‌ను గాలికొదిలేసిందని, సీఎం చంద్రబాబు మౌలిక సదు పాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. మచిలీపట్నం-రేపల్లె రైలు మార్గం పూర్తయితే చెన్నై కోల్‌కతా మార్గంలో ట్రాఫిక్ తగ్గుతుందన్నారు. సరుకు రవాణా రైళ్లను మచిలీపట్నం వైపు మళ్లించే అవకాశం ఉందన్నారు. బందరు పోర్టు పనులు పూర్తయితే రైల్వే లైను అవసరమన్నారు.





గుడివాడలో 200 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

స్వాతంత్ర్య వేడుకలకు సర్వం సిద్ధం

మచిలీపట్నం టౌన్, ఆగస్టు 14 : కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత గురువారం తొలిసారిగా నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు మచిలీపట్నం పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌ను ముస్తాబు చేశారు. మంత్రి కొల్లు రవీంద్ర జాతీయ జెండాను ఎగుర వేసి సందేశం ఇవ్వ నున్నారు. ఉత్తమ సేవలందించిన అధికారులకు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందచేస్తారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఏర్పాట్లపై సమీక్షించారు.

200 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ

గుడివాడ : హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం పాఠశాల, కళాశాల విద్యార్థులతో 200 అడుగుల జాతీయ జెండాతో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని స్థానిక ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రారంభించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజబాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హర్ ఘర్ తిరంగా..

- వేడుకలకు గ్రామ, వార్డు సచివాలయాలు సిద్ధం కావాలి
- అధికారులకు కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ ఆదేశం



గుడివాడ : జిల్లాలోని అన్ని గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో పెద్ద ఎత్తున హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయం నుంచి జిల్లా అధికారులతో గూగుల్ కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదే శాల మేరకు జిల్లా వ్యాప్తంగా జాతీయత భావం పెంపొందేలా పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించాలన్నారు. ర్యాలీలో విద్యార్థులు, వాలంటీర్లు పాల్గొనేలా చూడా లన్నారు. ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగిరేలా అధికారులు చొరవ చూపాల న్నారు. జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో భారీ ర్యాలీ నిర్వహించి ప్రజాప్రతినిధు లను భాగస్వాములను చేయాలన్నారు. మత్స్యశాఖ ద్వారా పడ వల్లో తిరంగా కార్యక్రమాన్ని ఆకర్షణీయంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో జేసీ గీతాంజలి శర్మ, ఇన్‌చార్జ్ డీఆర్వో శ్రీదేవి, ఆర్డీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నీటి సమస్యను పరిష్కరిస్తాం..

గన్నవరం మండలం కొండపావులూరులోని జాతీయ విపత్తు నిర్వహణ సంస్థలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని కలె క్టర్ బాలాజీ ఉన్నతాధికారులకు తెలిపారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ వివిధ జిల్లాల కలెక్టర్లతో విభజన చట్టం ద్వారా రాష్ట్రంలో నెలకొల్పిన జాతీయ సంస్థల్లో మౌలిక సదుపాయాల కల్పనపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

గుడివాడ ప్రత్యేకత చాటి చెప్పాలి : వెనిగండ్ల

గుడివాడ : అన్నక్యాంటీన్‌ను ప్రారంభించేం దుకు వస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు గుడి వాడ ప్రత్యేకత చాటిచెప్పేలా ఘనస్వాగతం పలకా లని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. బుధవారం స్థానిక తుమ్మల రాంబ్రహ్మం పార్కులో గురువారం చంద్రబాబు ప్రారంభించనున్న అన్నక్యాంటీన్ పను లను కలెక్టర్ బాలాజీ, జేసీ గీతాంజలి శర్మ, పురపా లకశాఖ డైరెక్టర్ హరినారాయణన్‌లతో కలిసి పరిశీ లించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వం దుర్మార్గంగా అన్న క్యాంటీన్‌లను నిలుపుదల చేసిందని, తిరిగి వాటిని పునఃప్రారంభిం



చడం సంతోషకరమని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, కూటమి నాయ కులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ మళ్లింపు

గుడివాడ : ముఖ్యమంత్రి చంద్రబాబు గుడి వాడ పర్యటన నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు తలె త్తకుండా గురువారం ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 3 వరకు గుడివాడ పట్టణం వైపు లారీల రాకపోకలను నిషేధించినట్టు డీఎస్పీ పి.శ్రీ కాంత్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తప్ప నిసరి పరిస్థితుల్లో పామర్రు రోడ్డులోని పెద్ద కాలువ నుంచి గుడ్లవల్లేరు మీదగా ముదినేపల్లి, కైకలూరు, ఏలూరు వైపు హనుమాన్ జంక్షన్, ఏలూరు జాతీయ రహదారికి చేరుకోవాలని సూచించారు.

ప్రతిభకు పురస్కారాలు

షేక్ చినసైదాకు పోలీస్ మెడల్



చందర్లపాడు : గ్రామానికి చెందిన షేక్ చిన సైదా రాష్ట్రపతి నుంచి ఇండి యన్ పోలీస్ మెడల్ అవార్డుకు ఎంపికయ్యారు. ఏపీ ఇంటెలిజెన్స్ విభాగంలో పనిచేస్తున్న ఆయన దిగువ మధ్య తరగతికి చెందినవాడు. కష్టపడి అంచెలంచెలుగా ఎదిగాడు. ఇంటెలిజెన్స్ విభాగంలో ఉత్తమ సేవలకుగాను ఇండియన్ పోలీస్ మెడల్ లభించింది. సైదా ఎంపిక పట్ల హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

ఆర్పీఎఫ్ షేక్ నయీం బాషాకు..



రైల్వేస్టేషన్ : విజయవాడ డివిజన్‌లో ఆర్పీఎఫ్ అనలైటికల్ డేటా మేనేజ్‌మెంట్ సెల్ ఏఎస్ఐ షేక్ నయీం బాషాకు పోలీస్ మెడల్ దక్కింది. 1995లో కానిస్టేబుల్‌గా ఉద్యోగాన్ని ప్రారంభించి చిత్తశుద్ధి, అంకిత భావంతో ఆయన సేవలు అందిస్తున్నారు. రిక్రూట్‌మెంట్ కమిటీలకు అను బంధ సిబ్బంది నియామకాలలో అభ్యర్థుల పదోన్నతుల కోర్సులకు సంబం ధించి డేటా తయారీలో కీలకపాత్ర పోషిస్తున్నారు. రికార్డు సమయంలో ప్రక్రియను పూర్తిచేసి ఉన్నతాధికారుల ప్రశంసలు పొందారు. 2020 నుంచి దాదాపు 530 ఇన్వెస్టిగేషన్ కేసులు చేప ట్టారు. ట్రిబ్యునళ్ల కేసుల విచారణలో నయీం బాషా విశ్లేషణలు బాగా ఉపకరించాయి.

సహకార రంగంతోనే రైతుల ఆర్థికాభివృద్ధి

- ఆర్బీఐ డైరెక్టర్ సతీష్ మరాఠే

హనుమాన్‌జంక్షన్‌రూరల్, ఆగస్టు 14 : సహకార వ్యవస్థతోనే పాడిరైతుల ఆర్థికాభివృద్ధి సాధ్యమని, దీనిని ప్రభుత్వాలు కూడా ప్రోత్సహిస్తు న్నాయని ఆర్బీఐ డైరెక్టర్ సతీష్‌మరాఠే అన్నారు. వీర వల్లిలోని ప్రాజెక్ట్ కామధేను(విజయ) పాల ఉత్ప త్తుల ఫ్యాక్టరీని సహకార భారతి రాష్ట్ర అధ్యక్షుడు అడ్డూరి శ్రీనివాసరావు, మహారాష్ట్రకు చెందిన రీజ నల్ ఆర్గనైజేషన్ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్‌తో కలిసి ఆయన బుధవారం సందర్శించారు. పాడిరైతుల సంక్షేమానికి యూనియన్ ద్వారా చేస్తున్న సేవలు, పథకాల గురించి ఎండీ కొల్లి ఈశ్వరబాబు వివరిం చారు. సహకారరంగంలో అత్యాధునిక సాంకేతికతో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పాల ఉత్పత్తులను తయారు చేయడం అభినందనీయమని సతీష్ మరాఠే కొనియాడారు. పాడిరైతులకు మినీ డెయిరీల ఏర్పాటును ప్రోత్సహిస్తూ వారికి అవసరమైన నైపు ణ్యాన్ని అందించే విధంగా శిక్షణ, అవగాహన కార్య



ఆర్బీఐ డైరెక్టర్ సతీష్ మరాఠేను సత్కరిస్తున్న కృష్ణామిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు

క్రమాలు నిర్వహించాలని చైర్మన్ చలసాని ఆంజనే యులుకు సూచించారు. పాడిరైతులను ప్రోత్సహిం చేందుకు, పాలసేకరణ పెంపొందించే విధంగా విట మిన్ దాణాను, సాంకేతిక పరికరాలను సబ్సిడీపై అందించేలా చర్యలు తీసుకోవాలని ఆర్బీఐ డైరెక్టర్ సతీష్ మరాఠేను చైర్మన్ చలసాని కోరారు. అనంతరం సతీష్‌మరాఠేను కృష్ణామిల్క్ యూని యన్ తరఫున ఘనంగా సత్కరించారు. కార్యక్ర మంలో ఎండీ కొల్లి ఈశ్వరబాబు, ప్లాంట్ మేనేజర్ సరిత తదితరులు పాల్గొన్నారు.



కేరళ సీఎంకు చెక్కు అందజేస్తున్న బొండాడ రాఘవేంద్రరావు

వయనాడ్ విపత్తుకు రూ. 25 లక్షల ఆర్థిక సాయం

- నాగాయలంక వాసి వితరణ

నాగాయలంక, ఆగస్టు 14 : నాగాయలంక పర్రచివర గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త తన ఉదారతను చాటుకున్నారు. ఇటీవల కేరళలోని వయ నాడ్ ప్రాంతంలో వరదలతో వందలాది మంది చనిపోవటంతో బొండాడ రాఘవేంద్ర రావు స్పందించి బుధవారం కేరళ మంత్రి పినరన్ విజయన్‌ను కలిసి రూ.25 లక్షల చెక్కును అందజేశారు. దివిసీమ ప్రాంతానికి చెందిన ఆయన అందించిన సాయం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

రహదారి భద్రతా ప్రమాణాలు పాటించాలి

- ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని)

హనుమాన్‌జంక్షన్‌రూరల్, ఆగస్టు 14 : రహదారి భద్రతా ప్రమాణాలను పాటిస్తూ సాంకేతికత సాయంతో సురక్షిత గమ్యం చేరేలా వాహనాలను నడపాలని ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) సూచించారు. అంపాపురంలోని కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ మోడల్ డ్రైవింగ్ ఇనిస్టిట్యూట్‌ను బుధవారం ఆయన సందర్శించారు. హెవీ వెహి కిల్ డ్రైవింగ్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న 1072, 1073 బ్యాచ్ ట్రైనీలకు, రక్త దాతలకు ఆయన సర్టిఫికెట్లు అందజేశారు. లారీ ఓనర్స్ సంఘ అధ్య క్షుడు నాగుమోతు రాజా అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లా డుతూ, డ్రైవర్ల వృత్తి గౌరవప్రదమైనదని, వాహనం నడిపేటప్పుడు తగు జాగ్రత్తతో తోటి ప్రయాణీకుల పట్ల గౌరవంగా వ్యవహరించాలని సూచిం చారు. మౌలిక వసతులు లేని డ్రైవింగ్‌స్కూళ్ల కట్టడికి చర్యలు తీసుకుం టామన్నారు. జులై 1నుంచి వచ్చే సంవత్సరం మార్చి 31 వరకూ హెవీ వెహికిల్ డ్రైవర్లకు రిఫ్రెషర్ ట్రైనింగ్, సర్టిఫికేషన్ కార్యక్రమాన్ని ఉచి తంగా నిర్వహిస్తున్నట్టు నాగుమోతు రాజా తెలిపారు. ఫౌండేషన్ అధ్య క్షుడు కె.వి.రామారావు, కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ మ్యూచ్యువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ స్టోర్స్ అధ్యక్షుడు కోనేరు వెంకటరమేష్, కృష్ణాజిల్లా లారీ యజమానుల సంఘ ఉపాధ్యక్షులు కె.వి.ఎస్. చలపతిరావు, సూరపనేని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

960 సీసాలు తెలంగాణ మద్యం స్వాధీనం

వత్సవాయి, ఆగస్టు 14 : జాతీయ రహదారి 65పై భీమవరం క్రాస్ రోడ్డు వద్ద ఎస్ఈబీ అధికారుల వాహనాల తనిఖీలో భాగంగా ఓ కారులో అక్రమంగా తరలి స్తున్న 960 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. పల్నాడు జిల్లా అమరావతికి చెందిన పాణ్యం మోహన్‌రావు తెలంగాణ రాష్ట్రం కోదాడ మండలం రామాపురం క్రాస్ రోడ్డు వద్ద మద్యం దుకాణాల నుంచి 20 కేసుల మద్యం కొనుగోలు చేసి వాహ నంలో తరలిస్తూ పట్టుబడ్డాడు. కారు, మద్యంను సీజ్ చేసి మోహన్‌రావును అదుపు లోకి తీసుకున్నారు. మద్యం విలువ సుమారు రూ.1,38,240లు ఉంటుందని ఎస్ఈబీ ఎస్ఐ ఎస్.మణికంఠ రెడ్డి తెలిపారు.



స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలతో ఎస్ఈబీ అధికారులు

స్వాతంత్ర్య దినోత్సవ కానుక అన్న క్యాంటీన్లు

- కేశినేని శివనాథ్ (చిన్ని)



విద్యాధరపురం, ఆగస్టు 14 : స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా పేద ప్రజ లకు అందుబాటులో విజయవాడ పార్ల మెంట్ నియోజకవర్గ పరిధిలో 14 అన్నా క్యాంటీన్లను ప్రారంభిస్తున్నట్టు ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో బుధ వారం మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా గురు వారం 100 అన్న క్యాంటీన్లు ప్రారంభం కానుండటంతో పేద ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారని, నగరంలో పండుగ వాతావరణం నెలకొందని అన్నారు. గత జగన్ ప్రభుత్వం కక్ష పూరిత విధానాలతో అన్న క్యాంటీన్లను మూసివేసిందని విమ ర్శించారు. ఎన్నికల హామీలో కూటమి ప్రభుత్వం 100 రోజుల్లో 100 అన్నా క్యాంటీన్లను ప్రారంభిస్తామని చెప్పినా 65 రోజుల వ్యవధిలోనే క్యాంటీన్లను ప్రారంభించటం చంద్రబాబుకు పేద ప్రజల పట్ల అంకితభావానికి నిదర్శనమన్నారు. జగన్ నిర్ణయం కారణంగా పేద ప్రజలు ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశ్యంతో చంద్రబాబు పిలుపు మేరకు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా రాష్ట్రంలో 300 అన్న క్యాంటీన్లను పార్టీ శ్రేణులు నిర్వహించారని గుర్తు చేశారు. విజయవాడ పరిధి లోని కొండ ప్రాంతాలు, రూరల్‌లో పేదలు నివసించే ప్రాంతాల్లో నిత్యం మూడు వేలమందికి పైగా భోజనం అందించినట్టు తెలిపారు.



చంద్రబాబును కలిసిన మద్దిపాటి సీతారామమోహన్‌రావు

అన్నక్యాంటీన్లకు మూడెకరాల్లో కిచెన్ సామగ్రి

- మద్దిపాటి లక్ష్మీనారాయణ చౌదరి ట్రస్ట్ ఔదార్యం

భవానీపురం, ఆగస్టు 14 : ప్రముఖ చార్టర్డ్ అకౌం టెంట్, రమేష్ హాస్పిటల్ చైర్మన్ మద్దిపాటి సీతారామమోహ న్‌రావు తాను పుట్టి పెరిగిన ఏలూరు జిల్లా దెందులూరు గ్రామంలో తండ్రి మద్దిపాటి లక్ష్మీనారాయణ చౌదరి మెమోరి యల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మూడెకరాల్లో నిర్మించిన సువిశాల ఆధునిక బేస్ కిచెన్, ఎక్విప్‌మెంట్, మూడు ట్రాన్స్‌పోర్టు వాహనాలను అన్నక్యాంటీన్‌లకు ఇవ్వడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు. ఏలూరు జిల్లాలో 11 సెంటర్లకు అక్షయపాత్ర ద్వారా అల్పాహారం, మధ్యాహ్నం, సాయంత్రం భోజనాలను ప్రజ లకు అందించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబును సచివాల యంలో కలిసి సంసిద్ధత వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, మంత్రి పి.నారాయణ మద్దిపాటి సీతారా మమోహన్‌రావును అభినందించారు. ట్రస్ట్ మెంబర్ ఎంసీ దాస్, మేనేజర్ చావా శివ పాల్గొన్నారు.



రేషన్ బియ్యం లారీతో అధికారులు

20 టన్నుల రేషన్ బియ్యం స్వాధీనం

గుణదల, ఆగస్టు 14 : పేదలకు చేరాల్సిన 20 టన్నుల రేషన్ బియ్యాన్ని లారీలో తరలిస్తుండగా పట్టు కుని లారీని సీజ్ చేసి ఇరువురిపై కేసు నమోదు చేసి నట్టు సివిల్ సప్లై ఏఎస్‌వో లక్ష్మణబాబు తెలిపారు. లారీలో రేషన్ బియ్యం తరలిస్తున్నట్టు ముందస్తు సమా చారంతో బుధవారం ఉదయం గూడవల్లి వద్ద నిఘా పెట్టారు. కంచికచర్ల నుంచి 20 టన్నుల బియ్యం లోడుతో వస్తున్న లారీని గూడవల్లి వద్ద పట్టుకున్నట్టు చెప్పారు. లారీలో 122 సీల్డ్ గన్నీ బ్యాగ్లులు, 278 పాలిథిన్ సంచుల్లో రేషన్ బియ్యం ఉన్నట్టుగా గుర్తించామన్నారు. బియ్యం స్వాధీనం చేసుకుని ఎనికేపాడులోని రామయ్య రైస్ మిల్లులో భద్రపరిచి ఇరువురిని అదుపులోకి తీసుకుని పటమట పోలీసులకు అప్పగించినట్టు ఏఎస్‌వో లక్ష్మణ బాబు, ఆర్ఐలు శరత్‌బాబు,వెంకట రమ్యలు తెలిపారు.



క్షతగాత్రులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కొలికపూడి

ఆటో, మీని వ్యాన్ ఢీ

- ఒకరి మృతి, తొమ్మిది మందికి గాయాలు

ఎ.కొండూరు, ఆగస్టు 14 : కూలి పనులకు వెళ్లి తిరిగి వస్తుండగా ఆటోను మీనివ్యాన్ ఢీకొన్న ఘటనలో ఒక్కరు మృతి చెందాగా, 9మందికి తీవ్ర గాయాల య్యాయి. ఎ.కొండూరు ఎస్ఐ చల్లా కృష్ణ తెలిపిన వివ రాల ప్రకారం.. చీమలపాడు హరిజనవాడకు చెందిన కూలీలు పనులు ముగించుకొని సాయంత్రం ఆటోలో ఇంటికి వెళుతుండగా హరిజనవాడ సమీపంలో అతివే గంగా వచ్చిన మీనివ్యాన్ ఆటోను ఢీకొంది. ప్రమాదంలో మొక్కలకత్తి పుల్లమ్మ (54) అక్కడక్కడే మృతి చెందగా, చాపలమడుగు ఉమకు కాలు విరిగింది. మరో 8 మందికి తీవ్రగాయాలుకాగా 108 వాహనంలో మైలవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న తిరు వూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఆసుపత్రిలో క్షతగత్రులను పరామర్శించారు. కాలు విరిగిన ఉమను విజయవాడ తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతునట్టు ఎస్ఐ కృష్ణ తెలిపారు.

దళిత బాలికపై లైంగిక దాడి

పామర్రు : పామర్రు పట్టణంలో దళిత బాలికపై లైంగిక దాడి ఘటనలో నిందితుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ సీహెచ్ అవినాశ్ తెలిపిన వివ రాల ప్రకారం.. బస్టాండ్ పక్కబజార్లో తల్లితో ఉంటున్న దళిత బాలిక(17)పై సంతబజార్ మటన్ మార్కెట్‌లో కూలిపనులు చేసే ఎండీ సనాఉల్లా(20) (సనా) సోమ వారం రాత్రి బాలిక తల్లి లేనిసమయంలో ఇంట్లోకి చొర బడి ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలిక జరిగిన విషయాన్ని తల్లికి చెప్పడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. బుధవారం నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్టు ఎస్ఐ తెలిపారు.

శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి : సీఐ

హనుమాన్‌జంక్షన్‌రూరల్, ఆగస్టు 14 : శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తూ విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ సత్యనారాయణ అన్నారు. హనుమాన్ జంక్షన్ సీఐగా బుధవారం ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. నూతన సీఐకు బదిలీపై వెళ్తున్న సీఐ నరసింహమూర్తి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. శాంతిభద్రతల పరిరక్షణలో, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని సీఐ సత్యనారాయణ కోరారు.







రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యం

- బందరు రోడ్డుపై ట్రాఫిక్ మళ్లింపునకు మాస్టర్‌ప్లాన్
- ఏడాదిలోపు మూడు రోడ్ల అభివృద్ధి
- కానూరుతో పాటు మునిసిపాలిటీలోని మిగిలిన క్లస్టర్ల అభివృద్ధికి ప్రణాళికలు
- వీఆర్ సిద్ధార్థ కళాశాల ఫ్లైఓవర్ వద్ద డ్రెయిన్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్


వీఆర్ సిద్ధార్థ కళాశాల సైవంతెన వద్ద డ్రెయిన్ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న బోడె ప్రసాద్

పెనమలూరు, ఆగస్టు 14 : గత ప్రభుత్వ పాలనలో నిర్లక్ష్యానికి గురైన పంటకాల్వ రోడ్డు అభివృద్ధితో పాటు బందరు రోడ్డుకు సమాంతరంగా మరో మూడు రోడ్లను ఈ ఏడాది అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ తెలిపారు. బుధవారం వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల వద్ద జరిగిన డ్రెయిన్ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. టీడీపీ పాలనలో పటమట ఎన్టీఆర్ సర్కిల్ నుంచి కానూరు సనత్‌నగర్, అక్కడి నుంచి సిద్ధార్థ కళాశాల యాజమాన్యాన్ని ఒప్పించి వారిచే ఫ్లైఓవర్ నిర్మాణం చేపడితే కేవలం లక్షల ఖర్చుతో పూర్తి చేయాల్సిన సౌండ్ బారియర్, డ్రెయిన్ నిర్మాణ పనులు చేయలేక వైసీపీ ప్రభుత్వం చేతులెత్తేసిందని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే కోటిన్నరతో డ్రెయిన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, కళాశాల సహకారంతో దసరా నాటికి ఫ్లైఓవర్‌పై రాకపోకలు సాగేట్లు రహదారిని ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే మునిసిపాలిటీలో మూడు నుంచి నాలుగు కోట్ల నిధులతో డ్రెయిన్ల పూడికలు, రోడ్ల మరమ్మతులు చేపట్టామని పేర్కొన్నారు. కొద్దిపాటి వర్షానికే చెరువును తలపిస్తున్న కానూరు రోడ్లతో పాటు మునిసిపాలిటీలోని మిగిలిన క్లస్టర్ల అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేస్తామని, అభివృద్ధి నిధుల గురించి సంబంధిత మంత్రితో మాట్లాడానని తెలిపారు. మాస్టర్‌ప్లాన్‌లో భాగంగా బల్లెంవారి వీధి రోడ్డు, మహానాడు రోడ్డును నేరుగా పోరంకి పరిధి వరకు విస్తరించడం, మహదేవపురం కాలనీ వద్ద ఉన్న అరవై అడుగుల రోడును బందరు రోడ్డుకు సమాంతరంగా నిర్మాణం చేస్తామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిపై మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సహకారంతో రూ.24 కోట్లతో మూడు మండలాల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు కృషి చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు ముప్పా రాజా, తాతపూడి గణేష్, కమిషనర్ వెంకటేశ్వరరావు, బీజేపీ నాయకులు విజయేంద్ర, టీడీపీ నాయకులు అనుమోలు ప్రభాకరరావు, వెలగపూడి శంకరబాబు, యార్లగడ్డ సుచిత్ర, అంగిరేకుల మురళి, దోనేపూడి రవికిరణ్, నర్రా చంటి, శొంఠి శివరాం, సంగెపు రంగారావు, మాదు రామకృష్ణ, పీతా గోపీచంద్, సమీర్, ఇమాం, తుమ్మల రాంకుమార్, దండమూడి సాయిసుధ, బొప్పన లావణ్య, పండల రజిని, వీరంకి కుటుంబరావు, సంపర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి

గన్నవరం, ఆగస్టు 14 : స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతీ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు బుధవారం పిలుపు నిచ్చారు. పౌరుల్లో దేశభక్తిని పెంపొం దించేందుకు దేశ వ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా ప్రచారం జరుగుతుందని, ఈ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ప్రజలందరూ ఆనందంగా, పండుగల జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ నియోజక వర్గ ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.


ఎమ్మెల్యే యార్లగడ్డను సత్కరిస్తున్న అధ్యాపకులు

జూనియర్ కళాశాలలో సమస్యలు పరిష్కరించాలి

స్థానిక బాలుర ఉన్నత పాఠశాలల్లో కొనసాగుతున్న బాలికల జూనియర్ కళాశాల అధ్యాపకులు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావును మర్యాద పూర్వకంగా బుధవారం కలసి దుశ్శాలువాలతో సత్కరించారు. కళాశాలల్లో విద్యార్థినులు ఎంతమంది ఉన్నారని ఎమ్మెల్యే అడిగారు. బైపీసీ, ఎంపీసీలో 87మంది ఉన్నారని, గతేడాది ఫలితాల్లో కృష్ణాజిల్లాలో ప్రథమ స్థానం సాధించారని వివరించారు. త్వరలో కళాశాలకు వస్తానని సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే యార్లగడ్డ తెలిపారు. అధ్యాపకులు సుధాకర్, శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం, నాగేంద్ర, పద్మజ, టీఎస్‌టీయూసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బుస్సే నాగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బీసీల గురించి మాట్లాడే అర్హత జోగికి లేదు..

కంకిపాడు, ఆగస్టు 13 : బీసీల గురించి మాట్లాడే నైతిక అర్హత జోగికి లేదని, అధికారం కోల్పోయిన తరువాత మాజీ మంత్రి జోగి రమేష్‌కు బీసీలు, గౌడ కులస్తులు గుర్తుకు వచ్చారా అని కల్లుగీత కార్మికుల సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి కొండవీటి శివయ్య అన్నారు. స్థానిక విలేకరులతో బుధవారం ఆయన మాట్లాడుతూ, బీసీ బిడ్డ మరణిస్తే ఆందోళన చేసిన బీసీలపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఘటన మర్చిపోయావా, మాజీ ఎంపీ కొనకళ్ల, ప్రస్తుత మంత్రి అన గాని సత్యప్రసాద్ బాధిత కుటుంబానికి న్యాయం చేయాలంటూ ఆందోళన చేసిన విషయం మర్చిపోయావా అని ప్రశ్నించారు. సమావేశంలో కల్లుగీత సంఘం నేతలు పాల్గొన్నారు.

జీవన, సేంద్రియ ఎరువులు మేలు

జిల్లా వ్యవసాయాధికారిణి పద్మావతి


పెదపులిపాకలో రైతులకు సూచనలిస్తున్న అధికారులు

పెనమలూరు, ఆగస్టు 14 : జీవన, సేంద్రియ ఎరువులు వాడకంతో నాణ్యమైన దిగుబడులు పొందవచ్చని జిల్లా వ్యవసాయాధికారిణి పద్మావతి పేర్కొన్నారు. బుధవారం పెదపులిపాకలో మండల ఏఓ శైలజతో కలిసి రైతులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. పొలంగట్లపైన ఎర పంటలు, రక్షక పంటలు వేయడం ద్వారా చీడ పీడల బారి నుంచి పంటలను కాపాడుకోవచ్చని తెలిపారు. క్రిమి సంహారక, రసాయన ఎరువులను అధికారుల సూచనల మేరకు మాత్రమే వాడాలని సూచించారు. కార్యక్రమంలో ఏడీఏ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సూరంపల్లిలో పొలంబడి

గన్నవరం: మండలంలోని సూరంపల్లిలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. గుంపెన రవి రైతు పొలాన్ని పరిశీలించారు. పొలం గట్ల మీద కందులు చల్లాలని, వరితో పాటు అదనపు ప్రయోజనం కలుగు తుందని రైతులకు వివరించారు. సస్యరక్షణ చర్యలు పాటించి అధిక దిగుబడులు సాధించాలన్నారు. వీఏఏలు రవితేజ, భవాని, లక్ష్మణ్, నరేంద్ర, రైతు పాపారావు తదితరులు పాల్గొన్నారు.

అరుణాచలానికి ఆర్టీసీ సర్వీసు

ఉయ్యూరు, ఆగస్టు 14 : శ్రావణమాసంలో అరుణాచలం దర్శించుకోనే భక్తుల కోసం ఉయ్యూరు డిపో నుంచి ఈ నెల 17న శనివారం రాత్రి 8 గంటలకు సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటు చేసినట్టు డిపో మేనేజర్ కెఎస్ఆర్‌కె ప్రసాద్ సోమవారం ఓ ప్రకటనలో తెలి పారు. కాణిపాకం, అద్దగిరి, గోల్డెన్ టెంపుల్ దర్శించుకుని 18న అరు ణాచలంలో గిరిప్రదక్షణ, దర్శనం అనంతరం కాంచీపురం, తిరుత్తినిలో కొలువైన కుమారస్వామి దర్శనం, శ్రీకాళహస్తిలో వాయులింగేశ్వరస్వామి తరువాత ఉయ్యూరు చేరుతుందని తెలిపారు. వివరాలకు 7382893 468, 8919366868 సెల్ నంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

ఉంగుటూరు, ఆగస్టు 14 : ఎరువులు, క్రిమి సంహారక మందులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకన్నా అధిక ధరలకు విక్రయించినా, కాలం చెల్లిన మందులను రైతులకు అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని ఏవో వీవీఎస్ఆర్ఎస్ హరీష్‌కుమార్ ఎరువుల దుకాణాల నిర్వాహకులను హెచ్చరించారు. మండలంలోని తేలప్రోలు, ఆత్కూరు, పొట్టిపాడు, పెదఅవుటపల్లి గ్రామాల్లోని పీఏసీఎస్‌లు, ప్రైవేటు డీలర్స్ దుకాణాలను ఏవో బుధవారం తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఏఈవో బి.దుర్గానాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

దేశభక్తిని అలవర్చుకుంటేనే భవిష్యత్తు

గుణదల, ఆగస్టు 14 : చిన్ననాటి నుంచి దేశభక్తి.. సంస్కృతీ సంప్రదాయాలను అలవర్చుకుంటే భవిష్యత్తు ఉంటుందని బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి, కురుమద్దాలి ఫణికుమార్ అన్నారు. ప్రసాదంపాడులోని వివేకానంద కాన్సెప్ట్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో బుధవారం హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బొప్పన హరి కృష్ణ, బీజేపీ నాయకులు లఖమరాజు, మల్లికార్జునరాజు, నాదెండ్ల మోహన్, సదాశివరావు తదితరులు పాల్గొన్నారు.


రంగన్నగూడెంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

హనుమాన్‌జంక్షన్‌రూరల్ : మహనీయుల త్యాగాల ఫలితంగా లభించిన స్వాతంత్రాన్ని కాపాడుకుంటూ ప్రజల్లో జాతీయభావం పెంపొందించేందుకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం అని ఆళ్ల గోపాలకృష్ణ, వేములపల్లి శ్రీనివాసరావు వేర్వేరు కార్యక్రమాల్లో తెలిపారు. రంగన్నగూడెం, వేలేరు, పెరికీడు గ్రామాల్లో బుధవారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమం వైభవంగా నిర్వహించారు.

ఉయ్యూరు : స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం జయహో భారత్ తిరంగా ప్రదర్శన నిర్వహించి చిరువ్యాపారులకు, ప్రజలకు జాతీయ పతాకాలు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ జోన్ చైర్‌పర్సన్ ఎండీ ఇస్మాయిల్ పర్యవేక్షణలో క్లబ్ క్యాబినెట్ డిప్యూటీ సెక్రటరీ నూకల వెంకట సాంబశివరావు హాజరై ప్రదర్శనను జెండా ఊపి ప్రారంభించారు.


ఉయ్యూరులో జాతీయ పతాకాలు పంపిణీ చేస్తున్న క్లబ్ సభ్యులు

అమ్మపేరుతో ఒక మొక్క-పర్యావరణానికి రక్ష



ఉంగుటూరు, ఆగస్టు 14 : అమ్మపేరుతో ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి దానిని సంరక్షిస్తే అది వృక్షమై భావితరాలకు స్వచ్ఛమైన గాలి, నీడను అందించడంతోపాటు పర్యావరణాన్ని రక్షిస్తుందని తేలప్రోలు ఉషారామా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ సుంకర రామబ్రహ్మం అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం ఏక్ పేడ్ మా కే నామ్ మెగా క్యాంపెయిన్ నిర్వహించారు.

హెచ్ఐవీ నియంత్రణపై అవగాహన

ఉయ్యూరు, ఆగస్టు 14 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ సంస్థ, ఫండ్ ఇండియా లింక్ వర్కర్‌స్కీమ్ ఆధ్వర్యంలో మీకు తెలుసా కార్యక్ర మంలో భాగంగా బుధవారం ముదునూరు, కలవపాములలో ఎయిడ్స్ నియంత్రణపై ప్రదర్శన, పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిస్ట్రిక్ రిసోర్స్ పర్సన్ పి.లక్ష్మణ్‌నాయక్ మాట్లాడుతూ, హెచ్ఐవీ, లైంగికంగా సంక్రమించే వ్యాధి అని, ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు రెండు నెలలపాటు నేకో నేతృత్వంలో మీకు తెలుసా కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సూపర్‌వైజర్ రాకేశ్, ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్‌పీలు పాల్గొన్నారు.

ఉయ్యూరు రూరల్ ఎస్సైగా సురేశ్‌బాబు

ఉయ్యూరు, ఆగస్టు 14 : ఉయ్యూరు రూరల్ ఎస్సైగా కొండపల్లి సురేశ్‌బాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కోనసీమ అంబేడ్కర్ జిల్లా రామచంద్రాపురం నుంచి బదిలీపై ఉయ్యూరు రూరల్‌కు రాగా ఇక్కడ పనిచేస్తున్న అవినాశ్ బదిలీపై పామర్రు వెళ్లారు.

పేకాడుతున్న ఇద్దరి అరెస్టు

ముదునూరు శివారు పొలాల్లో పేకాట శిబిరంపై పోలీసులు బుధవారం దాడిచేశారు. ఇద్దరిని అరెస్టు చేసి రూ. 41,200 నగదు స్వాధీన పరుచుకున్నట్టు రూరల్ స్టేషన్ రైటర్ నాగరాజు తెలిపారు.

అమెజాన్ ఇంటర్న్‌షిప్ పూర్తి

పెనమలూరు, ఆగస్టు 14 : పీవీపీ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో సీఎస్ఈ విభాగ మూడవ సంవత్సరం విద్యార్థులు కే లావణ్య, ఏ హరిణి అమెజాన్ ఇంటర్న్‌షిప్‌ను సాధించి విజయవంతంగా పూర్తి చేశారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శివాజీబాబు తెలిపారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	95, 104, 115
చికెన్ విత్ స్కిన్	184
చికెన్ స్కిన్‌లెస్	194



నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ.4.86

రైతుబజారుకు సెలవు నేడు

గుడివాడ: సీఎం చంద్ర బాబు పర్యటన నేపథ్యంలో గురు వారం రైతు బజారుకు మార్కె టింగ్ శాఖ అధికారులు సెలవు ప్రకటించారని, గుడివాడ ప్రాంత ప్రజలు గమనించాలని ఈవో శ్రీకాంత్ ఓ ప్రకటనలో తెలిపారు.

ప్రేమ పేరుతో వేధింపులు..యువతి ఆత్మహత్య

పామర్రు, ఆగస్టు 14: ప్రేమ పేరుతో ఓ యువకుడి వేధింపులు భరించలేక పసుమర్రు శివారు వీరాబత్తినపురం హరిజనవాడకు చెందిన యువతి(17) ఆత్మ హత్యకు పాల్పడింది. "అదే గ్రామానికి చెందిన బట్టు ప్రవీణ్(18)తో యువతికి ఉన్న పరిచయంతో తరుచూ మాట్లాడుకునేవారు. ప్రేమించాలని ప్రవీణ్ వేధింపు లకు పాల్పడడంతో మనస్థాపంతో వారం క్రితం యువతి పురుగుమందు తాగింది. కుటుంబసభ్యులు ఆస్పత్రికి తరలించగా, చికిత్సపొందుతూ మంగళవారం సాయం త్రం మృతిచెందింది. బుధవారం మృతదేహానికి పోస్టుమార్టం చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేశాం." అని ఎస్సై అవినాష్ తెలిపారు.

బైక్‌ల చోరీ.. నిందితుడి అరెస్టు

మచిలీపట్నం టౌన్, ఆగస్టు 14: నగరంలో మూడు నెలలుగా ఏడు బైక్‌లు అపహరించిన నింది తుడిని బుధవారం చిలకలపూడి పోలీసులు అరెస్టు చేసి బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. "కొబ్బరితోట, సర్కారుతోట, చిలకలపూడి రింగురోడ్డుల్లో సర్కారు తోటకు చెందిన తటవర్తి వెంకటసాయి ఏడు బైక్‌లను చోరీ చేశాడు. అతనిని బుధవారం అరెస్టు చేసి బైక్‌లు స్వాధీనం చేసుకుని, కోర్టులో హాజరు పరిచాం." అని సీఐ సతీష్ తెలిపారు.





గ్రామీణులకు మెరుగైన వైద్యసేవలే లక్ష్యం

● 104 ప్రోగ్రామ్ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రమేష్

బంటుమిల్లి, ఆగస్టు 14: గ్రామీణ ప్రజానీకానికి మెరుగైన వైద్యసేవలు అందించడమే ప్రభు త్వ లక్ష్యమని 104 ప్రోగ్రామ్ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ అన్నారు. బుధవారం చోరంపూడి లో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రక్తపోటు, మధుమేహం, హిమోగ్లోబిన్ పరీక్షలు చేయాలని ఆదేశించారు. అందుతున్న వైద్యసేవలపై ప్రజలను అడిగి తెలుసు కుని, రికార్డులను పరిశీలించారు. వైద్యాధికారులు సువర్చల జయశ్రీ, చిన్ని కృష్ణ, ఎంపీహెచ్‌ఈవో ఏడుకొండలు, హెల్త్ సూపర్‌వైజర్ ఏసుదాసు పాల్గొన్నారు.

పీహెచ్‌సీల్లో మెరుగైన వైద్యసేవలందిస్తాం

తోట్లవల్లూరు: పీహెచ్‌సీల్లో మెరుగైన వైద్యసేవలందిస్తామని జిల్లా వైద్యాధికారిణి(డీఎంహెచ్ వో) జి.గీతాబాయి అన్నారు. తోట్లవ ల్లూరు పీహెచ్‌సీని బుధవారం ఆమె సందర్శించి వైద్యసేవలను పరిశీలించారు. కాన్పుల వార్డును సందర్శించి తల్లీబిడ్డ ఆరోగ్యాన్ని తెలుసుకున్నారు. చాగంటిపాడుకు చెందిన భవ్యలక్ష్మికి ఆపరేషన్ లేకుండా మొదటి కాన్పు జరిగిం దని డీఎంహెచ్‌వోకు పీహెచ్‌సీ వైద్యాధికారిణి టి.సాయిప్రసన్న వివరించారు. ఇలాంటి కాన్పులు ఎక్కువగా జరిగేలా గర్భిణుల్లో విశ్వాసం కల్పించాలని సూచించారు. రక్త పరీక్ష, మందుల విభాగాలను పరిశీలించారు. రోగులకు ఇబ్బంది లేకుండా సేవలందించాలని సిబ్బందికి సూచించారు.



చోరంపూడిలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న 104 ప్రోగ్రామ్ జేడీ డాక్టర్ రమేష్, తోట్లవల్లూరు పీహెచ్‌సీలో పుట్టిన బిడ్డను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో గీతాబాయి

గుడివాడలో ఉషోదయ సూపర్ మార్కెట్ ప్రారంభం

● 23వరకు ప్రత్యేక ఆఫర్లు: ఎండీ మన్నవ యుగంధర్

గుడివాడ: గుడివాడ లాంటి చిన్న పట్టణంలో అత్యాధునిక సూపర్ మార్కె ట్‌ను ఉషోదయ సంస్థ ఏర్పాటు చేయడం అభినందనీయమని, నాణ్యమైన నిత్యావస రాలను అందుబాటుధరల్లో తీసుకొచ్చారని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. బుధ వారం ఏలూరురోడ్డులోని హోమియో ఆస్ప త్రి పక్కన ఉషోదయ సూపర్ మార్కెట్ 32వ బ్రాంచ్‌ను ఎంపీ కనకమేడల రవీంద్ర, ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, గద్దె రామ్మోహన్, జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ గద్దె అనురాధతో కలిసి ఆయన ప్రారంభించారు. తొలుత జ్యోతిప్రజ్వలన చేసి, అమ్మకాలను ప్రారంభించారు. అభి వృద్ధి చెందుతున్న గుడివాడ లాంటి ప్రాంతాల్లో మరిన్ని ఉషో దయ సంస్థలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కామినేని ఆకాం క్షించారు. కాలానికి అనుగుణంగా ఉషోదయ సూపర్ మార్కెట్లు ప్రజలకు చేరువ అవుతున్నాయని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో నాణ్యతకు, నమ్మకానికి ప్రతీకగా ఉషో దయ సూపర్ మార్కెట్లు నిలిచాయని ఎంపీ కనకమేడల పేర్కొ న్నారు. ఈనెల 14వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ప్రత్యేక ఆఫర్లను ప్రకటించామని ఉషోదయ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మన్నవ యుగంధర్ తెలిపారు. ఉన్నత వ్యాపార విలువలతో విని యోగదారుల ఆదరణతో గుడివాడలో 32వ స్టోర్‌ను ప్రారంభించా మన్నారు. 2005లో తొలిసారి హైదరాబద్ ఏఎస్ నగర్‌లో తొలి స్టోర్‌ను ప్రారంభించామని, తెలంగాణలో 19, ఆంధ్రలో 13 స్టోర్లు ఏర్పాటు చేశామని నిత్యావసర వస్తువులతో పాటు గృహోపకరణా లను అందుబాటులోకి తెచ్చామని ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, వినియోగదారులు పాల్గొన్నారు.



స్టోర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, కామినేని శ్రీనివాస్, గద్దె రామ్మోహన్, ఎంపీ కనకమేడల రవీంద్ర, ఉషోదయ ఎండీ మన్నవ యుగంధర్

ఎంపీడీవోల బాధ్యతల స్వీకరణ

● మొవ్వ ఎంపీడీవోగా సుధా ప్రవీణ్

కూచిపూడి, ఆగస్టు 14: మొవ్వ మండల అభివృద్ధి అధికారిగా జి.సుధాప్రవీణ్ బుధవారం బాధ్యతలు స్వీకరిం చారు. ఈవోపీఆర్డీ సీతారామరాజు, ఏవో ఎస్.శ్రీనివాసరావు, కార్యాలయ అధికారులు, సిబ్బంది స్వాగతం పలికారు.

పామర్రు ఎంపీడీవోగా రామకృష్ణ

పామర్రు: పామర్రు ఎంపీడీవోగా వై.రామకృష్ణ బాధ్య తలను స్వీకరించారు. ఏవో ఎంప్రమీల, సీనియర్ అసిస్టెంట్ శ్రీరామచంద్రమూర్తి స్వాగతం పలికారు.

తోట్లవల్లూరు ఎంపీడీవోగా స్వర్ణలత

తోట్లవల్లూరు: తోట్లవల్లూరు ఎంపీడీవోగా టి.స్వర్ణలత బాధ్యతలు స్వీకరించారు. సూపరింటెండెంట్ ఉషారాణి, సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు.

సిల్టు తొలగింపు పనుల పరిశీలన

పెడన, ఆగస్టు 14: డ్రైన్లలో సిల్టు తొలగింపు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ ఆదేశించారు. పట్టణంలోని డ్రైన్లలో సిల్టు తొల గింపు పనులను బుధవారం ఆయన పరిశీలించారు. పట్టణం లో డ్రైనేజీ వ్యవస్థ లేదని, ఫలితంగా మురుగునీటి పారుదల సరిగా లేదని అన్నారు. ఏఈ రామాంజనేయులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

మునిసిపాలిటీ వాహనాల్లోనే

చెత్త వేయండి: కమిషనర్

పెడన: చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయొద్దని మునిసి పాలిటీకి చెందిన వాహనాల్లో మాత్రమే వేయాలని లేకుంటే జరిమానా విధిస్తామని ప్రజలను మునిసిపల్ కమిషనర్ బి.వెంకట్రామయ్య హెచ్చరించారు. 14వ వార్డులో ఇంటింటికీ వెళ్లి చెత్త వేయడంపై ఆయన అవగాహన కల్పించారు.

చౌటపల్లిలో పొలంబడి

గుడివాడ రూరల్, ఆగస్టు 14: వరి పొలాల్లో అధిక యూరియా విని యోగంతో అనర్థాలు కలుగు తాయని, సేంద్రియ ఎరువులను వినియోగించుకోవా లని ఏడీఏ నిమ్మగడ్డ రమాదేవి సూచించారు. బుధ వారం చౌటపల్లిలో జీఏపీ(గుడ్‌అగ్రికల్చర్ ప్రాక్టీస్) పై పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. మం డల ఏవో అనంతలక్ష్మి, ఏఈవో అనిత, అట్లూరి రమణ ప్రసాద్, రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

పీఏసీఎస్‌ల ద్వారా ఎరువులందించాలి

కూచిపూడి, ఆగస్టు 14: పీఏసీఎస్‌ల ద్వారా ఎరువులు అందించాలని ప్రభుత్వాన్ని వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారా యణరావు డిమాండ్ చేశారు. దూరప్రాంతాల నుంచి ఎరువులు తెచ్చుకోవడం వల్ల మొవ్వ మం డల రైతులకు ఖర్చులు పెరిగి, కాలం వృథా అవు తోందన్నారు. ఇప్పటికే యూరియా వంటి కొన్ని రకాల ఎరువులు అందుబాటులో లేని కారణంగా రైతులు అవస్థలు పడుతున్నారని, అన్నిరకాల ఎరు వులను పీఏసీఎస్‌ల ద్వారా రైతులకు అందుబాటు లోకి తేవాలని నారాయణరావు కోరారు.

గ్రామాలకు నిధుల మంజూరులో సమప్రాధాన్యం

● ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ హామీ

నాగాయలంక, ఆగస్టు 14: "గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు చిత్త శుద్ధితో పని చేయాలి. అభివృద్ధి నిధుల మంజూరులో రాజకీయం చేయను. అన్ని గ్రామాలకు సమ ప్రాధాన్యం ఇస్తా. స్థానిక సంస్థలకు ప్రభుత్వ నిధులతోపాటు నా సంపూర్ణ సహకారం అందిస్తా. కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థలకు నిధులు ఇస్తుంది." అని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ స్పష్టం చేశారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భోగాది రాఘవరాణి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులు చట్ట బద్ధమైనపా లన అందించాలని, అభివృద్ధిలో నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో నిలపాలని, అరాచకాలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఎమ్మెల్యేను ఎంపీపీ, తహసీల్దార్ ఎం.హరినాథ్ బాబు, ఎంపీడీవో కిషోర్ సీతారామకుమార్, సర్పంచ్‌లు మండలి ఉదయభాస్కర్, కైతేపల్లి అంకాలు, అంబటి శ్యామ్‌ప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు, కార్యదర్శులు సత్కరించారు.

ఉపాధి పనుల సామాజిక తనిఖీ

మోపిదేవి, ఆగస్టు 14: ఉపాధి హామీ పథకంలో కూలీల మస్టర్ల నిర్వహణ సక్రమంగా ఉండాలని సిబ్బందికి సామాజిక తనిఖీ డీఆర్పీ పి.శ్రీనివాసరావు సూచించారు. బుధవారం వెంకటాపురం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ తుమ్మా సోములమ్మ అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో డీఆర్పీ సామాజిక తనిఖీ నివే దికను వివరించారు. చిర్లపాలెంలో ఉపాధి పనుల్లో కూలీల మస్టర్లు, సంతకాలు, వేలి ముద్రల్లో తేడాలను గమనించామని, మండల బృందానికి నివేదిక పంపుతామని తెలిపారు. కూలీల వద్దకు వెళ్లి విచారణ చేయకుండా తనిఖీలు చేస్తున్నారంటూ పలువురు ఆరోపించారు. ఇన్‌చార్జి ఎంపీడీవో రామలిం గేశ్వరరావును దీనిపై వివరణ కోరగా, గ్రామ స్థాయిలో సామాజిక తనిఖీ పక్కాగా నిర్వహించేలా చూస్తామన్నారు.

హాస్టల్‌లో సమస్యల పరిష్కారానికి కృషి

అవనిగడ్డ, ఆగస్టు 14: అవనిగడ్డలోని సాంఘిక సంక్షేమ కళా శాల బాలుర వసతిగృహం సమస్యలను ఎమ్మెల్యే మండలి బుద్ధప్ర సాద్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు తెలిపారు. బుధవారం ఆయన హాస్టల్‌ను పరిశీలించారు. బాత్‌రూమ్‌లు, పిల్లలు పడుకునే గదులకు తలుపులు లేకపోవడం, ఫ్లోరింగ్ కుంగిపోవటం, డైనింగ్ హాలులో వాటర్‌పైపు ట్యాపులు ఉన్నా పని చేయడంలేదని గుర్తించారు. విద్యార్థులతో కలిసి రాయపూడి భోజనం చేశారు. ఆయ నతో వార్డెన్ శ్రీనివాసరావు ఉన్నారు.

సెయింట్ ఆన్స్‌లో ఆర్వో ప్లాంట్ ప్రారంభం

అవనిగడ్డ, ఆగస్టు 14: సెయింట్ ఆన్స్ చర్చి ఆస్పత్రిలో తమ తండ్రి విక్కుర్తి వీర రాఘవయ్య పేరుతో పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాస్ ఆయన సోదరుడు రాంబాబు కొత్త పైపులైన్, మినీ ఆర్వో వాటర్‌ప్లాంట్‌ను రూ.లక్షకు పైగా వెచ్చించి ఏర్పాటు చేశారని ఆస్పత్రి సుపీరియర్ సిస్టర్ మోలీ థామస్, అడ్మినిస్ట్రేటర్ వాల్సాలు తెలిపారు. బుధవారం మినీ ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభం సందర్భంగా విక్కుర్తి శ్రీనివాస్, రాంబాబు, కోటేశ్వరరావును వారు సత్కరించారు. డాక్టర్ స్మితాజోస్, సిస్టర్ ప్లావియా బిజీజోసెఫ్, శాంతి ఫ్రాన్సిస్, వర్రే బసవరావు, బర్మా శ్రీను, నాంచారయ్య పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల

తనిఖీలు

మచిలీపట్నం టౌన్, ఆగస్టు 14: చిన్నాపురం సెక్షన్ పరిధిలో బుధవారం విజిలెన్స్ ఈఈ కె.వెంకటేశ్వ రరావు, మచిలీపట్నం ఆప రేషన్ ఈఈ ఎం.భాస్కర రావు ఆధ్వర్యంలో 36 బృం దాలు విద్యుత్ కనెక్షన్లను తనిఖీలు చేశారు. 1462 గృహ అవసరాల సర్వీసు లు, 130 ఆక్వా, 50 ఇతర సర్వీసులు కలిపి మొత్తం 1670 సర్వీసులను వారు తనిఖీ చేశారు. వీటిలో 163 అనధికారికంగా అదనపు లోడ్ వినియోగిస్తున్నట్టు గుర్తించామని, వినియోగదా రులకు రూ.8 లక్షల జరి మానా విధించామని తెలి పారు. డిప్యూటీ ఎగ్జి క్యూటివ్ ఇంజనీర్ శ్రీనివా సులు, చిన్నాపురం సెక్షన్ ఏఈఈ జి. బసవశాస్త్రులు తదితరులు పాల్గొన్నారు.